జూన్ 1వతేదీ హనుమజ్జయంతి

# గురువాణి

సంపుటి 2 సంచిక 10 జూన్, 2024



## ప్రశ్నలు - సమాధానములు

పూజలో మనలను పీడించే కొన్ని అనుమానాల నుండి మనం ఎలా బయట పడాలి?

## నివారణోపాయములు

ఋణవిమోచన పాశుపతం

## శ్రీవిద్యా సాధన

విశేష షోడశ సువాసినీ పూజ

## శ్రీవిద్యా మందిరాలు

తారా-తారిణి శక్తి పీఠం, ఒరిస్సా

## గురువాణి

గురువుని పూజించడం ఎలా?

# కార్యసిద్ధి హనుమాన్ మంత్రము



త్వమస్మిన్ కార్య నిర్యోగే ప్రమాణం హరిసత్తమ
హనుమాన్ యత్నమాస్థాయ దుఃఖ క్షయకరో భవ

# గురువాణి

## విషయ సూచిక

**గురువాణి**
**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి-2 | సంచిక-10 | జూన్ 2024

**గురువాణి**
**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**
శ్రీవిద్యా జ్ఞానపీఠం (Srividya Learning Centre)
వారిచే తయారుచేయబడినది.

ఈ పత్రికలోని చిత్రములు అంతర్జాలము (Internet)
నుండి డౌన్ లోడ్ చేయబడినవి.

**గురువాణి**
**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**
అందరికీ షేర్ చేయడం,
యూట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్
పేజిలలో చేరడం ద్వారా పీఠం యొక్క
కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

©
**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
(సౌందర్య లహరి యొక్క ఒక విభాగము)
#27&28 Chairman Rajamanikyam Street,
Karthinagar, Near new railway station,
KANCHIPURAM 2, Tamil Nadu - 631502, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org

Follow on | Subscribe

Subscribe Newsletter

| ఈ సంచికలో | పేజీ |
|---|---|
| కవర్ పేజీ చిత్రము<br>పంచముఖ ఆంజనేయ స్వామి | 01 |
| ధ్యానం<br>కార్యసిద్ధి హనుమాన్ మంత్రము | 02 |
| ప్రవచనం<br>గురువుని పూజించడం ఎలా? | 05 |
| ఖడ్గమాల<br>11 వ భాగం – ఆరు శక్తులు<br>(హృదయ దేవి నుండి అస్త్ర దేవి వరకు) | 06 |
| శ్రీ విద్యా జ్ఞానపీఠము సమాచారం | 09 |
| సాధన<br>విశేష షోడశ సువాసినీ పుజ | 12 |
| శ్రీవిద్యా మందిరములు<br>తారా-తారిణి శక్తి పీఠం, ఒరిస్సా | 18 |
| నివారణోపాయములు<br>ఋణవిమోచన పాశుపతం | 23 |
| ప్రశ్నలు – సమాధానములు<br>పూజలో మనలను పీడించే కొన్ని<br>అనుమానాలనుండి మనం<br>ఎలా బయట పడాలి? | 24 |
| సాధకుల అనుభవాలు<br>శ్రీ రాజేశ్ పారపిల్ గారు,<br>ఆక్లాండ్, న్యూజిలాండ్ | 25 |
| బాలల విభాగము<br>తెనాలి రామకృష్ణ 6 – పాలు తాగని పిల్లి | 27 |
| రాబోయే కార్యక్రమాలు<br>గురూజీ పర్యటన | 31 |
| శ్రీవిద్యా తరగతులు | 32 |
| చివరి పేజీ చిత్రము<br>ఆణిముత్యాలు | 37 |

# గురువుని పూజించడం ఎలా?



"లోకంలో ప్రతి గురువు, తన శిష్యులు తనచేత బోధింపబడిన ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ, తనలాగే అనేకానేక అనుభవాలు పొంది, వీలుంటే, తనను కూడా దాటిపోవాలని ఆకాంక్షిస్తూ ఉంటారు. అందుకు తగిన బోధనలు చేస్తూ ఉంటారు. శిష్యులు మనసులో ఉంచుకోవలసిన లక్ష్యం గురువుకు ప్రీతి కలిగించడమే. ఎందుకంటే, గురు సాక్షాత్ పరబ్రహ్మ అని మనం గురువుకు అత్యున్నత స్థానం ఇస్తాము"

కాబట్టి కనబడని ఆ దైవాన్ని మానుష రూపంలో మనకు అందించే అవతారమే గురువు. ఇందుకు, శిష్యులు అనుసరించవలసిన సూచనలు

**1. సదా నామస్మరణ** – గురునామమొక్కటున్న చాలు, వేనవేల మంత్రములేల అని ఆర్యోక్తి. సదా గురునామము, గురువుచే చెప్పబడిన దేవతా స్తోత్ర పారాయణము, ఆధ్యాత్మికా సాధనా మార్గములను క్రమం తప్పకుండా అనుసరించాలి.

**2. సారూప్యము** – ముక్తిని పొందడానికి ఉన్న నాలుగు మార్గాలలో మొదటిది సారూప్యము. గురువుతో శిష్యుడు సారూప్యం కావాలి. అంటే, గురువు లాగా శిష్యుడు వేష ధారణ, అలంకరణ చేసుకోవాలని కాదు. తన రూపం బాహ్య రూపం కాదు. ఆ రూపం ప్రదర్శిస్తున్నటువంటి లక్షణాలు, గుణగణాలు. ఎటువంటి లక్షణాలు ఉంటే భగవదనుభూతి సదా పొందగలమో ప్రత్యక్షంగా నిరూపించేవాడే గురువు. అందుచేత, శిష్యులు గురువు మాట తీరు, ప్రేమ భావం, అకుంఠిత దీక్ష నిర్వికార భావన...ఇటువంటివి సదా పరిశీలిస్తూ, వాటిని అనుభవంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించాలి.

**3. సామీప్యము** – అందరికీ, గురువుకు శారీరకంగా సామిప్యంగా ఉండడం సాధ్యం కాకపోవచ్చును. ఎక్కడున్నా, సర్వకాల సర్వావస్థలయందు గురువును భావిస్తూ, ప్రతి చర్యలోనూ ప్రతి ఆలోచన లోనూ, ప్రతి వాక్కు లోను గురువును ఆవాహన చేసుకొనడమే సామీప్యము. అందుకే అంటారు – నిల్చుంటే రామమయం, కూర్చుంటే రామమయం , పడుకుంటే రామమయం, రామ్ రామా రామ్. దహరాకాశమునందు గురువును నిలిపి, ఏ పనిని చేస్తున్నా, గురువు తనచేత చేయిస్తున్నారు అన్న భావనతో ఉండడమే సామీప్యము. ఈ భావన ఉన్నప్పుడు, దుష్కర్మ చేసే అవకాశమే రాదు. గొప్ప రక్షణ లభిస్తుంది.

**4. సాలోక్యము** – గురువు ప్రత్యక్షంగా ప్రపంచంలో కనపడు తున్నప్పటికీ, నిజానికి భావనాపరంగా వేరే లోకంలో విహరిస్తూ ఉంటారు. అందులో ఎప్పుడూ ముక్కోటి దేవతలు, కనీవిని ఎరుగని మంత్రములు, అద్భుత చైతన్యాన్ని కలిగించే ఆధ్యాత్మిక అనుభూతులు, అపరిమిత ఆనందము సదా దర్శిస్తూ ఉంటారు. శిష్యుడు కూడా, ప్రాపంచిక ధర్మాలు నెరవేరుస్తూ, గురువుతో సహా, అటువంటి లోకంలో విహరించడానికి ప్రయత్నించాలి.

**5. సాయుజ్యము** – ముక్తి అనగా ఏమిటో అర్థం అయితే, అది లభించినట్లే కదా. దీనినే సాయుజ్యము అని కూడా అంటారు. వ్యావహారిక భాషలో చెప్పాలంటే, అమ్మ ఒడిని చేరడం. నిజానికి సర్వత్రా వ్యాపించిన అమ్మకు ఒడి ఎక్కడ ఉన్నదని చెప్పగలము. కనబడని స్వర్గము, తెలియని ముక్తి, వీటి కోసం తాపత్రయ పడడం కన్నా, ప్రత్యక్షంగా కనబడే గురుపాదములను ఆశ్రయించడమే ఏకైక సాయుజ్య మార్గము. అందుకే, ధ్యానమూలం గురోర్మూర్తి, పూజామూలం గురోర్పదం. మంత్రమూలం గురోర్వాక్యం, మోక్షమూలం గురోర్కృపా – అని చెప్పబడింది.

సాధకులందరూ, పైన చెప్పబడిన పంచ సూత్రాలను పాటిస్తే, ఈ కలియుగంలో కూడా ముక్తిని సాధించవచ్చును అని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చును.

# శ్రీ దేవీ ఖడ్గమాల

(భాగము - 11)



**హృదయదేవి**

న్యాసంలో హృదయ, శిరో, శిఖా, కవచ, నేత్ర మరియు అస్త్ర అనే పదాలు వస్తాయి. ఇక్కడ కూడా అవే పదాలు వస్తాయి కానీ కొంచం అంతరం ఉంటుంది. న్యాసంలో భాగంగా హృదయ దేవి అని జపిస్తున్నప్పుడు మన హృదయంలో శుభానుభవం కలగాలి అని అర్థం. ఇక్కడ హృదయ దేవి అనగా 'నువ్వు మా అమ్మవి, మా హృదయంలో ఉన్నావు' అని. అమ్మను మన హృదయంలో గుర్తించినప్పుడు మనకు కరుణ పుడుతుంది అదే మనని మనం చూసుకున్నప్పుడు మనకు అసూయ లాంటి దుర్గుణాలు ఉంటాయి. దేవి అనే పదం దకార, వకారాలతో కూడి ఉంది. ఇక్కడ దకారం ఇవ్వడం, వకారం రక్షించడం. అమ్మా నువ్వే మాకు హృదయాన్ని ఇచ్చావు, రక్షిస్తున్నావు. ఇలాగ మనం హృదయదేవి అని జపించినప్పుడు రక్త, మజ్జ, మాంసం ఎముకలతో కూడిన ఈ భౌతిక శరీరాన్ని చూడకుండా మా హృదయంలో అమ్మ నివసిస్తున్నది అని గుర్తించాలి.

ఎప్పుడైతే హృదయ స్థానంలో అమ్మను ఆవాహనం చేసుకుంటామో, అప్పుడు ఆ హృదయంలో సంకుచిత భావాలు లేకుండా, విశాల హృదయంగా, ఎటువంటి జీవితాన్నైనా పరిపూర్ణ ఆనందంతో అనుభవించే శక్తి మనకు ఆపాదింపబడుతుంది.

**1. శిరోదేవి**

అమ్మ మనని ఈ ప్రపంచానికి అనుసంధానించే ఆలోచనలను ఇచ్చి మనలను మర్త్యులుగా (చావుతప్పని జీవి ) మారుస్తుంది. ఎప్పుడైతే మనం ఈ ప్రపంచంతో అను సంధానింపబడతామో అప్పుడు మన చుట్టూ జరిగే జనన – మరణాలను చూస్తాం. మనం కూడా ఏదో ఒక రోజు చనిపోతాం అనే విషయం తెలుసుకుంటాం. మనం మన శరీరానికి మరియు ఈ ప్రపంచానికి ఎక్కువ అనుసంధానించ బడి ఉండడానికి గల కారణం కూడా అమ్మే.

జగన్మాతను శిరస్థానములో ఆవాహన చేసుకుని, నాలో ఎప్పుడూ సదాలోచనలే కలుగుతూ, సత్కర్మలతో, సన్మార్గములో నడిపించమని ఆ జగన్మాతను ధ్యానించాలి.

**2. శిఖాదేవి**

శిఖను బిందుస్థానం లేదా అమృతస్థానం అని అంటారు. అందుకే బ్రాహ్మణులు తల వెనుక జుట్టుకి ఒక ముడి వేసుకుంటారు. ముడి వేసుకునేటప్పుడు వెనుక భాగంలో ఉన్న జుట్టుని లాగుతారు. ఈ జుట్టు అమృతస్థానంలో ఉండడం వలన మన స్పృహ జుట్టుకి ముడివేసినప్పుడల్లా ఆ స్థానముపైకి వెళుతుంది. అదే ఆడవారి విషంలో ఐతే రాకిడి/రాగిడి అనే ఒక ఆభరణం ఉంటుంది, అది చంద్రాకారంలో ఉంటుంది, దాన్ని అమృతస్థానంలో ధరిస్తారు.

శిరస్సునుండి వచ్చే ఆలోచనలు ప్రపంచంతో సంబంధం కలిగి ఉంటే, శిఖ స్థానములో ఉన్న ఆధ్యాత్మిక శక్తి, మన గురించి మనం తెలుసుకునే ఎరుకను కలిగిస్తుంది. అటువంటి స్వాత్మశక్తిని పెంపొందించమని అమ్మను శిఖా స్థానములో వేడుకోవాలి.

**3. కవచదేవి**

కవచం అనేది ఒక అద్భుతమైన పదం. మనం అమ్మను రక్షించమని అడగవలసిన అవసరం లేదు, అమ్మ మనని సదా రక్షిస్తూనే ఉంటుంది. అమ్మే మన కవచం/రక్షణ. ఒక త్యాగరాజ కీర్తనలో హనుమంతుడు కవచాన్ని గురించి చెప్తూ 'రామ అన్నప్పుడల్లా నా శరీరం పైన ఉన్న వెంట్రుకలు నిక్కపొడుచుకొంటున్నాయి, అవి నాకు చలితోడుగులాగా మారి నన్ను కాపాడుతున్నాయి' అంటారు. కనుక భగవంతుని నామ స్మరణే మనకు కవచం/రక్షణ.

ఉదాహరణకి మనం చిన్నతనంలో నాలుగు స్తంభాలాట ఆడేవాళ్లం. స్తంభం పట్టుకుని ఉన్నంతవరకు మనం నాట్ అవుట్, మనం పట్టుకున్న స్తంభం వదిలి వేరొక స్తంభానికి చేరుకునేలోపల మనని తాకితే మనం అవుట్. అంటే ఇక్కడ స్తంభం అమ్మ, అమ్మను పట్టుకుని ఉన్నంత వరకు మనకి ఏమి కాదు, అమ్మే కవచం. అమ్మను వదిలేస్తే ఏమైనా జరగవచ్చు.

రెండు చేతులతో మనలను మనమే కౌగిలించుకున్నట్లు భావించి, దీని ద్వారా, తనచే సృష్టించబడ్డ మాయ నుండి మనలను రక్షించమని, మాయాతీతురాలైనటువంటి అమ్మను వేడుకోవాలి.

**4. నేత్రదేవి**

గురువులు ధ్యానం చేసేటప్పుడు, వారు అమ్మవారిని తమ తలపై నిల్చున్నట్లు ఊహించుకుని, ఆమె కాళ్లు పట్టుకుని క్రిందకు దిగి వచ్చేలా చేసి ఇలా ధ్యానం చేసేవారు "అమ్మా! నేను మాట్లాడే ప్రతీ మాట నువ్వు మాట్లాడిస్తూ ఉన్నదే. నేను మీ యొక్క చెవులతో వింటున్నాను అందువలన నాకు ఏదైనా వినగలిగే శక్తి (శ్రుతిధారిణి విద్య) వచ్చింది.

ఓ నేత్రదేవి! నేను మీ యొక్క కళ్లతో చూస్తున్నాను. నేను నా ఇంద్రియాలను మీతో అనుసంధానిస్తున్నప్పుడు నేను

ఇంద్రుడిలా భోగాలు అనుభవిస్తున్నట్టు అనుభూతి చెందుతాను".

మనం లోకాన్ని భేదభావం, పక్షపాత దృష్టి లేకుండా చూడాలని, తద్వారా, సారూప్యతతో కూడిన సమభావాన్ని సాధించి, మూడవ నేత్ర స్థానం దగ్గర ఉత్తేజము కలిగించి, అలౌకిక జ్ఞానాన్ని ప్రసాదించమని అమ్మను వేడుకోవాలి.

### 5. అస్త్రదేవీ

అమ్మవారు పాశ, అంకుశ, పుష్పబాణ, చాపములు తన చేతులతో పట్టుకున్నారు, వాటిని చూస్తుంటే మనకు జీవిత సూత్రం అర్థమవుతోంది - మనకు కొంత వరకు అభిరుచి ఉండాలి, ప్రతిదానిలో మనకు క్రమశిక్షణ ఉండాలి, మన ఇంద్రియాలతో మన మనస్సును వేరు చేయాలి. ఈ గొప్ప జ్ఞానమే మన అస్త్రం. ఈ అస్త్రాలు మనకు అమ్మవారు ప్రతిసారీ ఇస్తున్నారు. అందుకే **"శస్త్ర-ప్రత్యస్త్ర-వర్షిణి"** అని అమ్మవారికి నామం ఉంది. మనకు కష్టాలు వచ్చినప్పుడు మనం ఈ అస్త్రాలను ఉపయోగించి కష్టాన్ని పరిష్కరించగలము మరియు ఈ అస్త్రాలను ఇచ్చినందుకు మనం అమ్మవారికి కృతజ్ఞతలు తెలుపుతాము.

అంతరార్థంలో చూస్తే, శబ్ద, స్పర్శ, రూప, రస, గంధాలు అయిన పంచ తన్మాత్రలు ప్రాపంచిక విషయాలలో పరిమితిగా, అంతరంగ జ్ఞాన విషయంలో అపరిమితంగా ఉపయోగించి, మన్మథ బాణములలో తగులుకొనకుండా, మనసును లక్ష్యము వైపు ఎక్కుపెట్టిన విల్లు వలె స్థిరంగా ఉంచి, మోహ పాశములో ఇరుక్కోకుండా, ఒకవేళ మన సాధన గతి తప్పినప్పుడు అమ్మవారు అంకుశ రూపంలో మనలో జ్ఞానాన్ని ప్రవేశపెట్టమని కూడా వేడుకొనడానికి ఈ అస్త్ర ధ్యానం ఉపయోగపడుతుంది.





# కాంచీపురం శ్రీవిద్యా జ్ఞాన పీఠం అప్డేట్

**మే 25వ తారీఖు నాడు బెంగుళూరు నుండి మన శ్రీవిద్యా జ్ఞానపీఠం కాంచీపురములోని ఒక వసతి గృహమునకు మార్చబడినది. గురువు గారు, పరివారము, అక్కడే ఉండి, కాంచీ పురం పీఠ స్థలములో ప్రథమంగా కాంపౌండ్ వాల్ నిర్మాణము త్వరలో ప్రారంభించి, తదుపరి, అంచెలంచెలుగా పీఠ నిర్మాణ కార్యక్రమమును పర్యవేక్షిస్తారు.**

ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులు ఆర్కిటెక్చరల్ డిజైన్: పీఠానికి సంబంధించిన అన్ని కట్టడాల డిజైన్ లు పూర్తి అయినవి. కాంపౌండ్ వాల్ డిజైన్ లు, ఎస్టిమేషన్ లు పూర్తి అయి, కాంట్రాక్టర్ నియామకం కూడా జరిగింది. రమారమి 20 లక్షల ఖర్చుతో ప్రీ క్యాస్ట్ స్లాబ్ ల పద్ధతిలో 9 ఎకరాల చుట్టూ కాంపౌండ్ వాల్, గేటు నిర్మించడం జరుగుతుంది. ఇది ఏప్రిల్ నెలలో ఉగాది నాడు లాంఛనంగా ప్రారంభించడానికి సంకల్పిస్తున్నారు. compound wall design దీనితోబాటు సర్వెంట్ క్వార్టర్స్, వసతి గృహము (ఒక భవనము), రెండు కాటేజిలు కట్టడానికి కాంట్రాక్టర్లనుండి టెండర్లు ఆహ్వానిస్తున్నాము.

**జరుగుతున్న పనులు బిల్డింగ్ అంచనాలు:** పీఠం పరిధిలోని వివిధ యూనిట్ల నిర్మాణానికి సంబంధించిన వివరణాత్మక అంచనాలను రూపొందించడం పూర్తి అయింది. ఈ అంచనాలు మెటీరియల్ ఖర్చులు, లేబర్, టైమ్ షెడ్యూల్‌లు మరియు మొత్తం బడ్జెట్ నుండి అన్ని అంశాలను కవర్ చేస్తాయి. సరైన ప్రాజెక్ట్ ప్రణాళిక మరియు ఆర్థిక నిర్వహణ కోసం ఈ కీలకమైన దశ అవసరం. మొత్తం పీఠం నిర్మాణానికి రమారమి 42 కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు వేశారు. దీనిని మూడు దశలలో నిర్మాణం చేయడానికి ప్రణాళికలు వేస్తున్నారు.

మొదటి దశలో అమ్మవారి పీఠము, యజ్ఞశాల, రెండు కాటేజ్ లు, 75 అపార్ట్మెంట్ లు, వాటర్ టాంక్ లు, ట్రాన్స్ ఫార్మర్ లు, రోడ్లు, డ్రైనేజి పనులు, వంటగదులు, డైనింగ్ హాలు, పనివారికి వసతి గృహములు, స్టోరేజ్ గదులు వగైరాలు నిర్మించబడతాయి. రెండవ దశలో గోశాల, పుష్కరిణి, మిగిలిన కాటేజ్ లు, మరొక 75 అపార్ట్ మెంట్ లు, ఔషధవనం ఉంటాయి. మూడవ దశలో మిగిలిన అన్ని పనులు, పూర్తి చేయబడతాయి.

**ముఖ్యమైన పనులు:**

**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) ప్రాజెక్ట్ నివేదికలు:** కార్పొరేట్ దాతలకు అందించే సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను సిద్ధం చేయబడ్డాయి. ఈ నివేదికలు మన ప్రాజెక్ట్‌ల స్వభావం మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత సూత్రాలకు అనుగుణంగా ఎలా ఉంటాయి అనే వివరాలను వివరిస్తాయి. ఈ ప్రక్రియలో, మనకు సాయం చేయడానికి ఒకరిద్దరు దాతలను(కంపెనీలు) గుర్తించాము. ఆ కంపెనీల పెద్దలను సంప్రదించడం జరుగుతున్నది.

**CSR నిధులను పొందడంలో మనకు సహాయం చేయడానికి ఆసక్తి ఉన్న వారిని సంప్రదించి, మాకు తెలుపవలసినదిగా మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.**



# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠనిర్మాణమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది.**

ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ప్రసిద్ధ **శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ** గారిచే ఒక **శ్రీ విద్యా జ్ఞాన పీఠము** నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన **రాజరాజేశ్వరి, సదాశివునిమీద** ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో **రాజశ్యామల, వారాహీ** దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు. అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి. నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడజూలై కాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము. వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.

కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.

ఆసక్తి గలవారు **+91 8088256632** నంబరునకు వాట్సాప్ సందేశం పంపగలరు.



దాతలు దిగువ ఇవ్వ బడిన **QR code** ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును.

మరిన్ని వివరములకు **8088256632, 9951998444, 8861858899** లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు. డొనేషన్ ఇచ్చెడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము.

The donation may be paid to the following account FROM ANY BANK ACCOUNT IN INDIA ONLY along with writing the DONOR name in the transaction slip for easy tracking. ALSO PLEASE PROVIDE YOUR PAN NUMBER FOR AUDIT REQUIREMENT

**Sri Vidya Learning Centre**
**Axis bank, Madhapur, Hyderabad, India.**
**Current Account No.: 918020064708498**
**Swift Code: AXISINBB553,**
**IFSC Code: UTIB0000553**
**Dr Visalasree PLEASE MESSAGE**
**+918088256632**
**IF YOU HAVE ANY QUESTIONS**



గురువాణి

# విశేష షోడశ సువాసినీ పూజ



# విశేష షోడశ సువాసినీ పూజ

**అమ్మవారిని ప్రకృతి స్వరూపంలో దర్శించుకోవాలనుకునే వారికి, 16 నిత్యల స్వరూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. ఈ పదహారు నిత్యలు కూడా, 16 చంద్రకళలే. కామేశ్వరి, భగమాలిని......అన్న పేర్లతో కల ఈ దేవతల పూజా విధానము గత సంచికలో (డిసెంబరు, 2022) వివరించబడినది. ఆ నిత్యలనే సువాసినుల రూపంలో అర్చించినప్పుడు అది విశేష షోడశ సువాసినీ పూజ అవుతుంది.**

**అది ఎలాగో చూద్దాము.**




సువాసినీ పూజ చేయడానికి

* రకమునకు 16 ఫలములు చొప్పున 16 రకాల ఫలములు
* 16 రంగుల చీరలు
* 16 రకముల పుష్పములు
* 16 రకముల మధుర భక్ష్యములు

సేకరించి పెట్టుకోవాలి.

* సంప్రదాయ బద్ధంగా, చక్కగా అలంకరించుకున్న 16 మంది సువాసినులను క్రింది పటములో చూపించినట్లు ఆయా నిత్యాదేవతల స్థానములలో కూర్చోబెట్టాలి.
* మధ్యలో ఉన్న 16వ సువాసిని మహానిత్య. ఆ స్థానంలో, వయసులో అందరికన్నా పెద్దవారిని కూర్చోబెట్టాలి.
* ఈ 16 మంది సువాసినులను పూజ చేయడానికి మరొక 16 మంది ఉపాసకులు వారి ముందు కూర్చోవాలి.
* సాధారణంగా సువాసినులను ఉన్నత ఉచితాసనంలో కూర్చోబెట్టి, వారి పాదముల వద్ద ఉపాసకులు ఆసీనులు కావడం ఉత్తమ పద్ధతి.

ఈ క్రింది పూజా విధానంతో ప్రతి ఒక్కరూ వారి వారి సువాసినులను పూజ చేయాలి.

**పూజా విధానము**

**1. గురుధ్యానము**

**2. గణపతి ధ్యానము**

**3. ఆచమనము**

**4. ప్రాణాయామము**

**5. సంకల్పము**

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, వియదాది జగన్మాత అనుగ్రహ సిద్ధ్యర్థం, నిత్య సౌభాగ్య సిద్ధ్యర్థం, నిత్యాదేవీ రూపేణ, షోడశ సువాసినీ పూజాం కరిష్యే.

**6. ఆవాహనము**

16 స్థానములలో ఉన్న సువాసినులను ఒకరి తరువాత ఒకరుగా, 16 నిత్యల మంత్రములతో ఆవాహన చేయాలి.

**కామేశ్వరి**

1. కామేశ్వరీ నిత్యా దేవతా మూలమంత్రం చెప్పి, ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ కామేశ్వరీ దేవతను ఆవాహనం చేయాలి.

**భగమాలిని – (ఈ దేవత మంత్రాన్ని పైకి చదవకూడదు)**

2. భగమాలినీ మూలమంత్రం చెప్పి, ఐం హ్రీం శ్రీం భగమాలినీ నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ భగమాలినీ దేవతను ఆవాహనం చేయాలి.

**నిత్యక్లిన్న**

3. నిత్యక్లిన్నా మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం నిత్యక్లిన్నా నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ నిత్యక్లిన్నా దేవతను ఆవాహనం చేయాలి.

**భేరుండా**

4. భేరుండా మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం బేరుండా నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, భేరుండా దేవతను ఆవాహనం చేయాలి.

**వహ్నివాసిని**

5. వహ్ని వాసిని మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం వహ్ని వాసినీ నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, వహ్ని వాసిని దేవతను ఆవాహనం చేయాలి.

**మహా వజ్రేశ్వరి**

6. మహా వజ్రేశ్వరీ మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం మహా వజ్రేశ్వరీ నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, మహా వజ్రేశ్వరీ దేవతను ఆవాహనం చేయాలి.

**శివదూతి**

7. శివదూతీ మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం శివదూతీ నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, శివదూతీ దేవతను ఆవాహనం చేయాలి.

**త్వరితా**

8. త్వరితా మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం త్వరితా నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, త్వరితా దేవతను ఆవాహనం చేయాలి.

**కులసుందరి**

9. కులసుందరీ మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం కులసుందరీ నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, కులసుందరీ దేవతను ఆవాహనం చేయాలి.

**నిత్యా**

10. నిత్యా మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం నిత్యా నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, నిత్యా దేవతను ఆవాహనం చేయాలి.

**నీలపతాకా**

11. నీలపతాక మూలమంత్రము చెప్పి, ఐం హ్రీం శ్రీం నీలపతాకా నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, నీలపతాక దేవతను ఆవాహనం చేయాలి.

**విజయ**

12. విజయా మూలమంత్రమును చెప్పి, ఐం హ్రీం శ్రీం విజయా నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, విజయా దేవతను ఆవాహనం చేయాలి.

**సర్వమంగళ**

13. సర్వమంగళా మూలమంత్రమును చెప్పి, ఐం హ్రీం శ్రీం సర్వమంగళా నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, సర్వమంగళా దేవతను ఆవాహనం చేయాలి.

**జ్వాలామాలిని**

14. జ్వాలామాలిని మూలమంత్రమును చెప్పి, ఐం హ్రీం శ్రీం జ్వాలామాలినీ దేవతాం ఆవాహయామి అని చెబుతూ, జ్వాలా మాలిని

దేవతను ఆవాహనం చేయాలి.

**చిత్రా**

15. చిత్రా మూలమంత్రమును చెప్పి, ఐం హ్రీం శ్రీం చిత్రా నిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, చిత్రా దేవతను ఆవాహనం చేయాలి.

**మహానిత్యా**

16. మహానిత్యా మూలమంత్రమును చెప్పి, ఐం హ్రీం శ్రీం మహానిత్యా దేవతాం ఆవాహయామి అని చెబుతూ, మహా నిత్యా దేవతను ఆవాహనం చేయాలి.

**7. సింహాసనము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవీ ప్రీతర్థ్యం నవరత్న సింహాసనార్థే పుష్పం సమర్పయామి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు రత్న సింహాసనార్థం పుష్పం సమర్పించాలి.

**8. పాద్యము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవీ ప్రీతర్థ్యం పాద్యం సమర్పయామి అని ఆ సువాసిని పాదముల మీద శుద్ధోకము చల్లాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినుల పాదముల మీద, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు శుద్ధోదకం సమర్పించాలి.

**9. అర్ఘ్యము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం అర్ఘ్యం సమర్పయామి అని ఆ సువాసినికి రెండు చేతులను సున్నితంగా శుద్ధోదకంతో తుడవాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినుల చేతులు, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు శుద్ధోదకంతో తుడవాలి.

**10. ఆచమనీయం**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం ముఖే ఆచమనీయం సమర్పయామి అని ఆ సువాసినికి నీరు త్రాగించాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు నీరు త్రాగించాలి.

**11. స్నానం**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం స్నానం స్నపయామి అని చెబుతూ, ఆ సువాసిని పాదములను ఒక ఇత్తడి పళ్లెములో ఉంచి, శుద్ధోదకంతో లేదా పసుపు కలిపిన నీటితో, విరివిగా అభిషేకం చేయాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినుల పాదములకు, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు అభిషేకం చేయాలి.

ఇక్కడ వీలైనచో, శ్రీసూక్తము చదువుతూ అభిషేకం చేయడం మంచిది.

అభిషకము పూర్తి కాగానే, సువాసినుల పాదములను శుభ్రవస్త్రముతో(ఉత్తమమైన వస్త్రము ఉపాసకులు ధరించిన చీర కొంగు) తుడిచి శుభ్రము చేసి, మరొక ఇత్తడి పళ్లెములో ఆ పాదములను ఉంచాలి.

**12. వస్త్రము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం వస్త్రం సమర్పయామి అని ఆ సువాసిని ఒడిలో నూతన వస్త్రములు ఉంచాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు నూతన వస్త్రములు(వివిధ రంగుల చీరలు) సమర్పించాలి.

**13. ఆభరణం**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం ఆభరణం/ఆభరణార్థే పుష్పం సమర్పయామి అని చెబుతూ, సువాసినికి శక్తి కొలది ఆభరణములు గానీ, పుష్పములు గానీ సమర్పించుకోవాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు ఆభరణములు లేదా పుష్పములు సమర్పించాలి.

**14. హరిద్రా చూర్ణ సహిత కుంకుమ**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీతర్థ్యం, సౌభాగ్య సిద్ధ్యర్థే, హరిద్రా చూర్ణ సహిత కుంకుమాన్ ధారయామి అని చెబుతూ,పాదములకు పసుపు రాసి, అలంకరణ చేసి, నుదుట కుంకుమాలంకరణ చేయాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు హరిద్రా చూర్ణ సహిత కుంకుమాలంకరణ చేయాలి.

**15. గంధము**

ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం అంతర్బహిర్ సత్సంగ సిద్ధ్యర్థే గంధం ధారయామి అని చెబుతూ, సువాసిని యొక్క కంఠమునకు గంధమును మృదువుగా వ్రాయవలెను.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు, ఒకరి తరువాత మరొకరికి, వారి ముందు కూర్చున్న ఉపాసకులు గంధము మృదువుగా వ్రాయవలెను.

**16. పుష్పములతో పూజ**

లలితా త్రిశతిలోని నామములలో 20 నామముల చొప్పున 15 మంది నిత్యా దేవతా రూపములోని సువాసినులకు, పుష్పములతో పూజ చేయాలి. 16వ నామమైన మహా నిత్యను పూజించేటప్పుడు, లలితా సహస్రనామము లేదా లలితా అష్టోత్తరము చదువుతూ పూజ చేయాలి.

ప్రారంభంలో నిత్య దేవతా నామము చెబుతూ, నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి అని చెప్పి, పూజ ప్రారంభించాలి. ఉదాహరణకు,

1. ఐం హ్రీం శ్రీం కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం విశాల దృక్పథ సిద్ధ్యర్థే పుష్పైః పూజయామి అని చెబుతూ, ఆ సువాసినికి వికసించిన పుష్పములతో పూజ చేయాలి. ఇక్కడ, త్రిశతి నామములలో మొదటి 20 నామములను చదవాలి.

ఇదే విధముగా మిగిలిన నిత్యా దేవతలరూపములోని సువాసినులకు పూజ చేయాలి.

| | | |
|---|---|---|
| 2. భగమాలినీ | త్రిశతి నామములలో | 21 నుండి 40 వరకు నామములను చదవాలి. |
| 3. నిత్యక్లిన్నా | త్రిశతి నామములలో | 41 నుండి 60 వరకు నామములను చదవాలి. |
| 4. భేరుండా | త్రిశతి నామములలో | 61 నుండి 80 వరకు నామములను చదవాలి. |
| 5. వహ్నివాసినీ | త్రిశతి నామములలో | 81 నుండి 100వరకు నామములను చదవాలి. |
| 6. మహా వజ్రేశ్వరీ | త్రిశతి నామములలో | 101నుండి120 వరకు నామములను చదవాలి. |
| 7. శివదూతీ | త్రిశతి నామములలో | 121నుండి140 వరకు నామములను చదవాలి. |
| 8. త్వరితా | త్రిశతి నామములలో | 141నుండి160 వరకు నామములను చదవాలి. |
| 9. కులసుందరీ | త్రిశతి నామములలో | 161నుండి180 వరకు నామములను చదవాలి. |
| 10. నిత్యా | త్రిశతి నామములలో | 181నుండి200వరకు నామములను చదవాలి. |
| 11. నీలపతాక | త్రిశతి నామములలో | 201నుండి220వరకు నామములను చదవాలి. |
| 12. విజయా | త్రిశతి నామములలో | 221నుండి240వరకు నామములను చదవాలి. |
| 13. సర్వమంగళా | త్రిశతి నామములలో | 241నుండి260వరకు నామములను చదవాలి. |
| 14. జ్వాలామాలినీ | త్రిశతి నామములలో | 261నుండి280వరకు నామములను చదవాలి. |
| 15. చిత్రా | త్రిశతి నామములలో | 281నుండి300వరకు నామములను చదవాలి. |

16. మహానిత్యా ఇక్కడ లలితా అష్టోత్తరము కానీ, సహస్రనామములు కానీ చదువుతూ పూజ చేయాలి.

### 17. ధూపం

కామేశ్వరీ నిత్యా దేవతాప్రీత్యర్థం అరిషడ్వర్గ విసర్జన యోగ్యతా సిద్ధ్యర్థే ధూపమాఘ్రాపయామి అని చెబుతూ సువాసినికి ధూపము ఆఘ్రాణింపజేయవలెను.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు ధూపము ఆఘ్రాణింపజేయవలెను.

### 18. దీపం

కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం అంతఃకరణ దర్శనా యోగ్యతా సిద్ధ్యర్థం దీపం దర్శయామి అని చెబుతూ, సువాసినికి దీపము చూపించవలెను.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు దీపము చూపించవలెను.

### 19. నైవేద్యము

కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం ఆత్మనివేదనార్థం యథాశక్తి నైవేద్యం నివేదయామి అని చెబుతూ సువాసినికి మధుర భక్ష్యములు, ఫలములు నివేదన చేయాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు మధుర భక్ష్యములు, ఫలములు నివేదన చేయాలి.

### 20. తాంబూలం

కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం తాంబూలం సమర్పయామి అని చెబుతూ, సువాసినికి తాంబూలం సమర్పించవలెను.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు తాంబూలం సమర్పించాలి.

### 21. హారతి

కామేశ్వరీ నిత్యా దేవతా ప్రీత్యర్థం ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి అని చెబుతూ, సువాసినికి హారతి ఇస్తూ, 16 రాగములలో ఒక రాగంతో ఒక పాటలోని కనీసం రెండు పంక్తులు పాడాలి.

ఇలాగే నిత్య పేరు మార్చి భగమాలినీ ఇత్యాది నిత్యల రూపంలో ఉన్న సువాసినులకు వారి ముందు కూర్చున్న ఉపాసకులు హారతి ఇస్తూ, మిగిలిన రాగములలో ఒక రాగముతో ఒక పాటలోని కనీసం రెండు పంక్తులు పాడాలి.

ఈ విధముగా, 16 మంది సువాసినులకు ఒకరి తరువాత ఒకరికి హారతి ఇచ్చేటప్పుడు ఒక్కొక్కరి వద్దా ఒక్కొక్క రాగము చొప్పున 16 రాగములలో ప్రతి పాటలోని కనీసం రెండు పంక్తులు పాడాలి.

| | |
|---|---|
| 1. బౌళి | 9. ఆనందభైరవి |
| 2. మోహన | 10. మాయమాళవ గౌళ |
| 3. హంసధ్వని | 11. కల్యాణ వసంతం |
| 4. హిందోళం | 12. సింధు భైరవి |
| 5. లలిత | 13. అభేరి |
| 6. అమృతవర్షిణి | 14. కల్యాణి |
| 7. రేవతి | 15. కాంభోజి |
| 8. జయంతశ్రీ | 16. మధ్యమావతి |

### 17. మంత్రపుష్పము

కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహీ, తన్నో దుర్గిః ప్రచోదయాత్
కులకుమారి విద్మహే మంత్రకోటి సుధీమహీ తన్నః కౌలీ ప్రచోదయాత్
త్రిపురసుందరీ విద్మహే పీఠకామినీ ధీమహీ తన్నః క్లిన్నే ప్రచోదయాత్
నిత్యాదేవీ సిద్ధి ద్వారా, హంస మంత్ర యోగ సిద్ధ్యర్థం మంత్ర పుష్పం సమర్పయామి.
అని చెబుతూ ఉపాసకులు అందరూ ఒకేసారి వారి వారి సువాసినుల పాదముల మీద పుష్పములను సమర్పించవలెను.

### సమర్పణ

కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,
మంత్రహీనం క్రియాహీనం,భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం
యత్పూజితం మయాదేవీ పరిపూర్ణం తదస్తుతే.
అనేన మయాకృత ఏతత్ విశేష షోడశ సువాసినీ పూజా ఫల ద్వారా, అస్మిన్ గృహే, అస్మిన్ బంధు జన గృహే, నిత్య సౌభాగ్య సిద్ధ్యర్థం, సర్వం శ్రీ జగన్మాతార్పణ మస్తు.
అని చెప్పి, ఎడమ చేతితో ఆ అక్షతల మీదుగా జలమును పళ్లెములో విడువవలెను.

ఓం శాంతిః శాంతిః శాంతిః

**పూర్తి పూజా విధానానికి క్రింది లింకును సందర్శించవచ్చును.**

https://srimeru.org/special-shodasa-suvasini-puja-telugu/

# తారా-తారిణి శక్తి పీఠం



# తారా-తారిణి శక్తి పీఠం, ఒరిస్సా

భారతదేశంలో శక్తి ఆరాధన సంప్రదాయం పురాతన కాలం నాటిది. భారతదేశంలో అనేక ముఖ్యమైన శక్తి క్షేత్రాలు ఉన్నాయి. వాటిలో ఒరిస్సా అత్యంత ముఖ్యమైనది. పూరీ, కోణార్క్, భువనేశ్వర్ లతో పాటు గంజామ్ జిల్లాలోని బర్హమ్ పూర్ పరిసర ప్రాంతాల్లో ఎన్నో ఆలయాలు ఉన్నాయి. గంజాం జిల్లాలోని బరంపురం నుండి 30 కి. మీ. దూరములో పురుషోత్తంపూర్ సమీపంలోని రుషికుల్య నది ఒడ్డున ఉన్న కుమారి కొండల పై ఉన్న తారా-తారిణి అత్యంత పురాతనమైన శక్తి పీఠాలలో ఒకటి.

ఈ కొండ ఎత్తు సుమారు 708 అడుగులు. మరియు మొత్తం వైశాల్యం 180 ఎకరాల భూమిలో విస్తరించి ఉంది. ఈ కొండను తారా తారిణి పర్వతము అని పిలుస్తారు. దీనినే పూర్ణగిరి అని కూడా అంటారు. కొండపై నుండి రుషికుల్య నది ఒడ్డు వరకు ఉన్న సుందరమైన దృశ్యాలు ప్రతి యాత్రికుడికి - సందర్శకుడికి అపారమైన ఆనందాన్ని మరియు ఆహ్లాదాన్ని అందిస్తాయి. ఆలయానికి వెళ్లే కొండ ముందు వైపున 999 మెట్లు ఉన్నాయి మరియు కొండ వెనుక భాగంలో భక్తులు పీఠం వద్దకు చేరుకోవడానికి వీలుగా వాహనానికి పక్కా రోడ్డు కూడా ఉంది.

## స్థల పురాణము

తన తండ్రి తలపెట్టిన నిరీశ్వర యాగమైన దక్ష యజ్ఞము సహించలేని సతీ దేవి యజ్ఞ కుండములో ప్రాణ త్యాగము చేయగా పరమేశ్వరుడు ఆమె దేహాన్ని తీసుకుని ప్రళయ భయంకర తాండవము చేస్తున్నాడు. ఆ ప్రళయాన్ని తప్పించాలి అని విష్ణుమూర్తి తన చక్రము ప్రయోగించి సతీ దేవి దేహాన్ని ఖండించగా ఆమె శరీర భాగాలు భూమిపై పడిన చోటు అత్యన్త శక్తి గల శక్తి పీఠములుగా విలసిల్లుతున్నాయి. వివిధ పురాణాల ప్రకారము ఈ శక్తి పీఠములు ప్రధానముగా 18 పీఠములుగాను, 4 పీఠములుగా, 108 పీఠములుగా చెప్పబడినాయి. కాళీ పురాణము ప్రకారము సతీ దేవి ముఖ భాగము పడిన కలకత్తా ప్రాన్తములో కాళీ మాతగా, హృదయ భాగమైన వక్ష స్థలము పడిన ఈ కుమారి కొండలపై తారా దేవిగా, యోని భాగము అస్సాం గౌహతిలో పడిన చోటున కామాఖ్య దేవిగా, పాద భాగము పడిన పూరీ లో విమలా దేవిగా ఆ తల్లి విరాజిల్లుతున్నది.

## నాలుగు ఆది శక్తి పీఠములు

ఋషి కుల్య తటే దేవీ తారాకస్య మహాగిరి!
తస్య శృంగే స్థిత తారా వశిష్ట రజిత పరా!!





అని బృహత్సంహిత సహితము ఈ నాలుగు ఆది శక్తి పీఠాలను పేర్కొంటున్నాయి.

### ఆలయ నిర్మాణ శైలి

ఒడియా దేవాలయ వాస్తు ఆగమ శాస్త్రము ప్రకారము పగోడా నిర్మితిలో ఇది ఒక అందమైన నిర్మాణము. జేగురు మట్టి రంగులలో దర్శనము ఇచ్చే ఈ దేవాలయము చూపరులకు అద్భుత అనుభవాన్ని ఇస్తుంది. అద్భుతమైన కళింగ శైలిలో సున్దరమైన ఎన్నో శిల్పాలు ఈ దేవాలయ గోడలపై కనిపిస్తాయి.

ప్రవేశ ద్వారము ఇరువైపుల్లా సింహ ప్రతిమలు, ద్వారము ముఖ భాగాన నవ గ్రహ దేవతల చిన్న ప్రతిమలు ఉంటాయి. మెట్ల మార్గములో ఒక చిన్న అమ్మవారి విగ్రహము ఉంటుంది. ఆ దర్శనము తరువాత ఆ మెట్లు ఎక్కడము సునాయాసముగా ఉంటుంది అంటారు. అది ఎక్కగానే విశాలమైన చదును భాగములో ఒక భవ్య గోపుర, రాజ గోపుర, విమాన శిఖరాలు కనువిందు చేస్తాయి. ఇది మూడు విభాగాలుగా కట్టిన నిర్మాణము. ఆకాశాన్ని అంటే అంత ఎత్తున ఉంటుంది. గర్భాలయ మంటపముగా శ్రీ మంటపము, దాని ముందు భోగ మంటపము, వాటి ముందు సభా మంటపము ఒకదానికి ఒకటి జోడించి ఒడియా నిర్మాణ శైలిలో చాలా సుందరంగా నిర్మించారు.

ప్రవేశ ద్వారము చక్కటి రాతి కట్టడము శిల్ప యుక్తముగా ఉన్నది. సభా మంటపం ముఖ భాగాన నాట్యాంగనలు , అప్సరసలు, కృష్ణ, బ్రహ్మ, విష్ణు మూర్తి, మహేశ్వరులు శిల్పితమై ఉన్నారు. ఎదురుగా మూల విరాట్ ను చూస్తున్న సింహ ప్రతిమ ఏనుగుపై అధిరోహించి ఉంటుంది. గర్భాలయము లోపల నలు చదరపు పిరమిడ్ ఆకారములో కనిపిస్తుంది. అక్కడే మూల విరాట్ విరాజమానమై ఉంటుంది. ప్రదక్షిణ మార్గములో అక్కడ గోడల పై వినాయకుడు, బిడ్డని ఎత్తుకుని ఉన్న వారాహీ, భయద రూపిణిగా రౌద్రాణి శిల్పాలు ఉన్నాయి.

### మూల మూర్తి

గర్భాలయములో తారా తరిణి మాత విగ్రహము చతుర్భుజములతో నిలబడి ఉంటుంది. చక్కటి నిండు రంగు పట్టు వస్త్ర ధారణతో, వెండి మకర తోరణముతో, రుద్రాక్ష ధారణతో ఈమె శివసతి అని చెప్పక చెబుతున్నది. పాద భాగాన నాలుగు శిరములు ఉంటాయి. ఈ నాలుగు





శిరములలో, ఇరుపక్కల గలవి సేవికలుగా, మధ్య ఉన్న రెండు శిరములు తారా, తరణి అను అక్క చెల్లెళ్లవిగా చెప్పబడుతున్నాయి. ఆ తల్లి ఒకానొక సమయాన ఈ అక్క చెల్లెళ్ళ రూపాన ప్రకటము అయ్యి తన ఆరాధన ఎలా జరగాలి అని వారిచే చెప్పి చేయించినట్లుగా ప్రతీతి. నిత్యమూ అమ్మను ఎర్రని పుష్పాలతో భక్తులు సేవించుకుంటారు. అమ్మకు కుడి ప్రక్కన త్రిశూలము, ఎడమ వైపున ఖడ్గము కూడా ఉన్నాయి.

శాక్తేయ ఆగమ రీతికి చెందిన ఈ తారా తరణి మందిరం తాంత్రిక శక్తి పీఠములో పేరెన్నిక గన్నది. ఈ ఆలయ ఆవరణలో ఎన్నో ఉపాలయాలు, శిల్పాలు, మహిమాన్విత వృక్షాలు, వాటి మూలములో నెలకొన్న దేవీ దేవతలు ప్రతి ఒక్కటీ అబ్బుర పరచే విశేషాలు.

దక్షిణ ఒరిస్సాలోని దాదాపు ప్రతి ఇంట్లో తారా-తారిణి దేవతలను తమ అధిష్టాన దేవిగా పరిగణిస్తారు.

### చారిత్రక విశేషాలు

తారా-తారిణి గిరిజన ఆరాధన మరియు మహాయాన బౌద్ధమత ప్రభావాన్ని కూడా సూచిస్తుంది. శక్తి ఆరాధన ప్రధానముగా భారత దేశములో గిరిజనులు సహితము చేసినట్టు తెలుస్తున్నది.

క్రీస్తుపూర్వం 1వ శతాబ్దానికి ముందు బౌద్ధ విశ్వాసంలోకి తాంత్రిక పద్ధతులు ఎప్పుడు ప్రవేశించాయో తెలియని కాలములో వీరు తారా దేవిని ఆరాధించేవారు అని తెలుస్తున్నది. బౌద్ధ తాంత్రికులచే తారా ఆరాధనతో పాటు కళింగ సముద్రపు చరిత్ర కూడా తమ సముద్ర యాత్రను ప్రారంభించే ముందు సాధవులు, వ్యాపారులు మరియు సముద్రపు మనుషులచే తారను పూజించాలని సూచించింది. ఒకప్పుడు రుషికుల్య నది ప్రయాణానికి అనుకూలంగా ఉండేది మరియు సముద్ర ప్రయాణ కార్యకలాపాలలో పాల్గొనే ఈ ప్రాంత ప్రజలలో తారాదేవిని ఆరాధించడం ఆచారం.

తారిణి అనగా తరింపజేసే తల్లి అని చెప్పవచ్చు. మానవుని జీవన పోరాటములో ఏర్పడే అనేక సమస్యలకు దారి చూపి ఆ కష్టాల సాగరాన్ని దాటించి ఒడ్డుకు చేర్చే తల్లీ ఈ తారా తారిణి మాత అని తాంత్రిక సాధకులు ఈ అమ్మని నిర్వచించారు. శాక్తేయులు తమ జీవితాలలో ఒక్క సారైనా దర్శించి తరించ వలసిన క్షేత్రాలలో ఈ తారా తారిణి ఆలయము ముఖ్యమైనది. అమ్మ హృదయ భాగము పడిన చోటుగాన ఆ మాతృహృదయ కారుణ్యాన్ని చవి చూపగల దివ్య క్షేత్రమే ఈ ఆలయము.

ఈ దేవాలయానికి వెళ్లడానికి ఆలయం ఉన్న పర్వత దిగువ భాగం నుండి ఆలయం వరకు రోప్ వే సదుపాయము ఉన్నది. దీనిలో ఒక గంటకు 600 మంది భక్తులు దేవాయాన్ని చేరుకోవచ్చును. దీనిలో వెళుతున్నప్పుడు అతి సుందరమైన ఋషికుల్య నది మరియు పరిసర ప్రాంతాలలోని లోయలు కనుల విందు చేస్తాయి. ఈ రోప్ వే సదుపాయము ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది.

### దేవాలయ సమయములు

ప్రతి ఉదయం 5 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 2.15 నుండి రాత్రి 9 గంటల వరకు దర్శనం.



**విశేష పూజలు**

మజ్జన అభిషేకము(రోజుకు రెండు సార్లు అనగా, ఉదయం సాయంకాలం ఒక గంట సేపు ఈ అభిషేకం ఉంటుంది. పసుపు, చందనము మరి కొన్ని సుగంధ ద్రవ్యాలను అభిషేక జలంలో ఉపయోగిస్తారు).

**అలంకార సేవ** – వివిధ రకముల పుష్పములు (ముఖ్యముగా మందార పుష్పములు), ఆభరణములతో అమ్మవారిని అలంకరిస్తారు.

**మంగళ హారతి , సద్య హారతి, పెహలీ భోగ్** – ఇవి వరుసగా నిర్వహించబడతాయి. ఈ సమయంలో కచోడి, ఇంకా వివిధ రకముల ఫలములు, మధుర భక్ష్యములు నైవేద్యం చేయబడతాయి.

**రాజభోగం, రాత్రి భోగం.** ఈ సమయంలో కచోడీ, పప్పు, కూరలు, ఖట్టా , వివిధ రకముల భక్ష్యములు నైవేద్యం చేసిన తరువాత భక్తులకు వితరణ చేయబడతాయి.

వీటితో పాటు **చండీపాఠ పఠనము** కూడా ప్రతి నిత్యమూ జరుగుతుంది.

విశేష ఉత్సవాల సమయంలో దేవాలయం అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచబడుతుంది. ఇవి కాకుండా, ప్రతి సంవత్సరమూ, చైత్ర మేళా, హోళీ, దసరా నవరాత్రులు, దీపావళి, సంక్రాంతి సమయాలలో మరిన్ని విశేష పూజలు ఉంటాయి. వీనిలో ముఖ్యమైనది చైత్ర మేళా ఉత్సవాలు. ఇవి చైత్ర మాసం అనగా ఏప్రిల్ నెలలో 21 రోజుల పాటు జరుగుతాయి. ఈ సమయంలో లక్షలాది మంది భక్తులు వచ్చి, తల నీలాలలను అమ్మవారికి సమర్పించుకోవడం ఆచారం. ప్రత్యేకించి అక్టోబరు నుండి ఫిబ్రవరి నెలల మధ్యలో ఈ తారాతారిణి ఆలయం దర్శించడం ఆహ్లాదకరంగా ఉండి, అనేక ఆధ్యాత్మిక అనుభూతులను కలిగిస్తాయి.

ఈ ఆలయాన్ని దర్శించడానికి వచ్చిన వారు ఉండేందుకు వసతి కోసం ఏర్పాట్లు కూడా ఉన్నాయి.

సింహద్వారం వద్ద యాత్రీ నివాస్, తారా తారిణి ట్రస్ట్ వారిచే నిర్వహించబడుతున్నది. ఇది కాకుండా, పంథ్ శాలా(హోటల్ నిరుపమా) కూడా పర్వత దిగువ భాగమునందు కలదు. వసతి కావలసిన వారు టూరిస్ట్ ఆఫీసర్, గంజాం, బెర్హాంపూర్ ఫోన్. 0860 2210980

**సంప్రదించవలసిన వ్యక్తుల వివరాలు**

ఛైర్మన్, టి. టి. డి. బి. మరియు రెవిన్యూ డివిజనల్ కమీషనర్, బెర్హాంపూర్.
ఫోన్ +91 680 22 81 456 (ఆఫీసు)
2292 755 (రెసిడెన్స్)
సెక్రటరీ, టి. టి. డి. బి. హిల్ పట్నా, బెర్హాంపూర్.
ఫోన్ 933 789 2106

చేరుకునేందుకు **రైలు మార్గము**

భువనేశ్వర్ వరకు రైలులో వచ్చి, అక్కడ నుండి మరొక రైలులో హరిచందన్ పూర్ రైల్వేస్టేషన్ కు చేరుకోవలెను.

సమీప **విమానాశ్రయం** – భువనేశ్వర్

బస్సు మార్గంలో బెర్హాంపూర్ నుండి తారాతారిణి ఆలయానికి చేరుకోవచ్చును.

ఇవి కాకుండా ప్రత్యేకంగా ట్యాక్సీల వసతి కూడా కలదు.
07381000962 (ఒడిశా క్యాబ్స్)



# ఋణవిమోచన పాశుపతం

**“ఆర్థిక పరమైన ఇబ్బందులు, అప్పుల బాధనుండి విముక్తి పొందటానికి శక్తివంతమైన పూజా విధానము “ఋణ పాశుపత సంపుటీకరణం.”**

ఈ పరిష్కారానికి ముందు ప్రతి ఒక్కరూ గమనించవలసినది ఏమిటంటే, మన ఆదాయానికి మించిన అవసరాలు పెంచుకొనడం, తాహతుకు మించిన ఖర్చులు పెట్టడం – అప్పులకు ముఖ్య కారణం. ఆర్థిక నియంత్రణ లేకుండా, మనం తప్పు దారి పట్టినప్పుడు, మంత్రాలు పని చేయకపోవచ్చును. అందుచేత,ఈ పరిష్కారాన్ని పాటించడానికి ముందు ప్రతి ఒక్కరూ, గతాన్ని తలచుకుని, గతంలో చేసిన ఆర్థికపరమైన పొరబాట్లు మరలా చేయము – అని స్థిరమైన వాగ్దానాన్ని చేసుకుని, దానిని పాటించాలి. అప్పుడే ఈ పరిష్కారం పని చేస్తుంది.

ఇంతకుముందు కుబేర పాశుపతం (నవంబరు, 2022 సంచిక) లో చెప్పినట్లు, ఋణ పాశుపత మంత్రంతో రుద్ర నమకంలోని ప్రతి అనువాకాన్ని సంపుటీకరణం చేసి, తరువాత చమకానికి ముందు వెనుక ఋణ పాశుపతాన్ని చదివి, చెఱకు రసంతో శివలింగానికి అభిషేకం చేయాలి. ఆ తరువాత చిత్ శక్తి అష్టోత్తరము చదువుతూ, వాకుడు పూలతో పూజ చేయాలి. చివరగా స్వచ్ఛమైన ఆవునెయ్యిని నైవేద్యంగా సమర్పించాలి. ఈ విధంగా 41 రోజులు ప్రతి రోజూ సాయం సమయంలో ఒకే స్థలంలో చేసినచో, గొప్ప ఫలితాలను పొందవచ్చును

**-: ఈ పూజ చేయవలసిన పద్ధతి :-**

**గురుధ్యానం, గణపతి ధ్యానం, ఆచమనం,  ప్రాణాయామం, సంకల్పం**

మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా శ్రీ పరమేశ్వర అనుగ్రహేన,
సకల ఋణ బాధా నివృత్తి సిద్ధ్యర్థం మనోశాంతి సహిత సర్వతో ముఖ అభివృద్ధి
సిద్ధ్యర్థం యథాశక్తి ఋణ పాశుపత సంపుటీకృత
రుద్ర నమక చమక అభిషేక పూజాం కరిష్యే.

పూర్తి పూజా విధానానికి క్రింది లింకును సందర్శించవచ్చును.

https://srimeru.org/runa-vimochana-pasupata-abhisheka-puja-telugu/

# పూజలో మనలను పీడించే కొన్ని అనుమానాలనుండి మనం ఎలా బయట పడాలి?

**జీవితం అంటే చాలా సంఘటనలు జరుగుతూ ఉంటాయి. వాటిని మన బుద్ధిని ఉపయోగించి, కొన్ని సంఘటనలు మంచిగాను, కొన్ని సంఘటనలు చెడుగాను భావించి, సుఖ దుఃఖాలకు లోనవుతూ ఉంటాము. మాములు సమయాలలో మీరు ఎలా ఉన్నప్పటికీ, పూజా సమయంలో కూడా ఇటువంటి భావన ఉండడం అంత భావ్యం కాదు.**

**ఉదాహరణకు, పూజా సమయంలో కొన్ని సంఘటనలను తీసుకుందాం.**

1. **హారతి** చూపించేటప్పుడు కొన్ని సమయాలలో ఆరిపోవడం జరుగుతుంది. దీనికి అసలు కారణం మనం వేగంగా హారతి పళ్లేన్ని తిప్పడం లేదా మంత్ర సమయానికి సరిపోయే కర్పూరం హారతి లో వేయకపోవడం, లేదా ఆ సమయానికి గాలి వేగంగా వీచడం. కానీ, కొంతమంది, దీనివల్ల ఏదో చెడు జరగబోతున్నదని ఊహించి, లేని చెడును భవిష్యత్తులో ఆవాహన చేయడం జరుగుతుంది. ఇది ఒకరోజుతో పోకుండా, కొన్ని రోజులపాటు మనలను పట్టి పీడిస్తూ ఉంటుంది. దీనికి, కాస్త ముందు జాగ్రత్త తీసుకుని, లేనిపోని కారణాలు అన్వయించుకోకుండా ఉంటే, జీవితం సుఖమయంగా ఉంటుంది. శ్రద్ధ, ఏకాగ్రత భగవంతుని మీద ఉంటాయి.

2. **కొన్ని సార్లు భగవంతునికి అలంకరించిన వస్త్రాలు** దీపానికి అంటుకుని, కాలిపోవడం జరుగుతూ ఉంటుంది. మనం తగిన జాగ్రత్త తీసుకుని, దీపానికి, వస్త్రాలకు తగిన దూరం పాటించి ఉండినట్లైతే ఇది జరిగి ఉండేది కాదు కదా. అది విడిచిపెట్టి, భగవంతుని వస్త్రాలు కాలిపోయాయి, నా జీవితంలో పెను ప్రమాదం రాబోతున్నది అని మనం బాధ పడడం, ఒకవేళ ఇది ఎవరికైనా చెప్పినా, వాళ్లు కూడా ఏదో విపరీతం జరిగింది, శాంతి చేయించాలి అని చెప్పడం – లోకరీతి. నిజానికి, నిజమైన భక్తుని భావన ఎలా ఉండాలంటే, "అమ్మా,నీకు నామీద ఎంత కరుణ తల్లీ నా వస్త్రము అంటుకోవలసినది తప్పించి, నీ వస్త్రాన్ని కాల్చుకుని నన్ను కాపాడావు. నీ అపార దయను నేను జీవితాంతం  మరువలేను" అని అనుకోవాలి. ఇటువంటి భావన భగవంతుని మీద భక్తిని పెంపొందించి మనకు శాంతిని కూడా అందిస్తుంది.

3. **కొబ్బరికాయ కొట్టినప్పుడు,** అది ఒక్కొక్కసారి కుళ్లి పోయి ఉంటుంది. ఈ సమయాలలో కూడా, ఎక్కువమంది జీవితంలో లేని చెడును ఊహించుకుంటారు. నిజానికి, కొంచెం జాగ్రత్త తీసుకుని, కొబ్బరికాయ కొనేటప్పుడే దాని పై భాగం మీద కొంచెం వేలితో కొట్టి శబ్దం చేస్తే, ఆ శబ్దాన్ని బట్టి మనం కాయ మంచిదా, కాదా అని సులభంగా తెలుసుకోవచ్చును. భగవంతునికి సమర్పించే ఫలం, పుష్పం..ఇవన్నీ మంచిగా ఉన్నాయ లేదా అని ముందుగా చూసుకోవాలి. పైగా, కొబ్బరికాయలో పువ్వు ఉంటే, చాలా శుభం జరుగుతుందని ఊహించుకోవడం కూడా అప్పుడప్పుడు చూస్తూ ఉంటాము.

నిజానికి, పూజ భక్తి శ్రద్ధలతో చేసినప్పుడు, ఉపాధుల ప్రమేయం ఉండదు.

అందుకే, "**సర్వోపాధి వినిర్ముక్తా, సదాశివ పతివ్రతా**" అని "**లలితా సహస్రనామం**"లో అమ్మవారు చెప్పారు.

ఇవే కాకుండా, భగవంతుని ఫొటో క్రింద పడిపోవడం, ఆచమన పాత్రలో నీరు క్రింద పడిపోవడం..... ఇలా అనేక సంఘటనలు జరగడానికి ఆస్కారం ఉన్నది. ప్రతి సంఘటనకు చెడు ఆపాదించకుండా, ముందు జాగ్రత్తలు తీసుకుంటూ, **దృష్టిని భగవంతుని మీద నిలపడం భక్తుని ప్రథమ కర్తవ్యం.**

# పీఠంలో నేను గడిపిన సమయం ఒక అద్భుతమైన అవకాశం

నేను కొన్ని సంవత్సరాల క్రితం శ్రీవిద్య దీక్షను పొందినప్పటి నుండి పీఠంలో గడపాలని కోరుకున్నాను. జనవరి 2024లో పీఠంలో సేవ కోసం నా దరఖాస్తును గురూజీ ఆమోదించారని భాను గారు నుండి విన్నప్పుడు చాలా సంతోషించాను. నా ప్రయాణాన్ని ప్రారంభించే ముందు పీఠంలో ఉన్న స్వచ్ఛంద సేవకులు పీఠంలో ఉన్నప్పుడు ఉండాల్సిన వస్త్రధారణ మొదలైన వాటికి సంబంధించిన మార్గదర్శకాలను అందించారు.

పీఠంలో 10 రోజుల పాటు సేవ కోసం జనవరి 2024 ప్రారంభంలో పీఠానికి చేరుకున్నాను, అప్పటికే అక్కడ అందుబాటులో ఉన్న స్వచ్ఛంద సేవకులు హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. పీఠంలోని వారి ప్రేమ, ఆప్యాయత మరియు పీఠంలో గల శక్తి వలన నేను ఇంట్లోనే ఉన్నాను అని భావించడానికి ఎంతో సమయం పట్టలేదు. ఆ సమయంలో గురూజీ, ఉషా అమ్మ ఆస్ట్రేలియాలో ప్రయాణిస్తున్నారు. డాక్టర్ విశాల శ్రీ అమ్మ మరుసటి రోజు కలిసి సాదర స్వాగతం పలికారు. స్వచ్ఛంద సేవకుల బృందం పీఠం యొక్క దైనందిన కార్యక్రమాలు మరియు బస సమయంలో మా విధుల గురించి ప్రేమగా వివరించారు. కొన్ని రోజుల తర్వాత గురూజీ మరియు ఉషా అమ్మ వచ్చారు వారిని ప్రత్యక్షంగా చూసి వారితో సమయం గడపడం నిజంగా ఆశీర్వాదంగా భావించాను.

**పీఠములో ఉన్న రోజులు ఈ క్రింది విధముగా గడిచేవి.**

1. స్వచ్ఛంద సేవకులు అందరమూ, ఉదయం 5 గంటలకల్లా లేచి కాలకృత్యములు తీర్చుకుని పీఠములో నిత్యం జరిగే పూజలకు ఆటంకము కలగకుండా నిశ్శబ్దంగా మా గదిలో వ్యక్తిగత సాధన ప్రారంభించేవాళ్ళము.

2. గురూజీ వారి గది నుండి బయటకు వచ్చి మమ్మల్ని ఆశీర్వదించేవారు. వారి కృపా కటాక్షం కొరకు ఎంతో ఆనందంగా ఎదురుచూసేవాళ్ళము.

3. మా సాధనను పూర్తి చేసి, గురూజీ మరియు విశాలమ్మల నిత్యపూజల తరువాత వారి పిలుపు కొరకు మరియు ప్రసాదం స్వీకరించడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూసేవాళ్ళము.

4. ప్రతి రోజూ, గురూజీతో కలిసి వాహ్యాళికి వెళ్లేవారము. ఆ సమయములో గురూజీ వారి జీవితములో జరిగిన అనుభవాలు గురించి చెప్పే విషయాలు ఆచరణాత్మక జ్ఞానంతో నిండి ఉండేవి. అందరూ వాటి నుండి స్ఫూర్తి పొంది వారి సాధనలో మరియు ఇతర విషయములలో పురోగమించేందుకు మార్గదర్శకాలుగా ఉండేవి.

5. మేము తిరిగి పీఠం వద్దకు వచ్చి, గురూజీచే నిర్వహించే పూజా కార్యక్రమాలు – గణపతి తర్పణం మరియు గురు మండల పూజ కోసం ఏర్పాట్లు చేసేవారము. పూజలు జరిగే సమయంలో అవసరమైన విధంగా సహాయం చేస్తూ ఏవిధమైన అవాంతరాలు ఏర్పడకుండా చూసుకునే వారము.

6.పూజలు పూర్తయిన తర్వాత, మేము రోజువారీ సేవా కార్యక్రమాలలో పాల్గొనే వారము. పీఠము నిర్వహణ కార్యకలాపాలు, వంటశాలలో సహాయం లేదా మాకు నిర్దేశించబడిన మరియు అవసరమైన ఏదైనా ఇతర సేవలలో పాల్గొనే వారము.

7. పీఠం జరిగే వేడుకలలో ఎంతో ఆనందంతో పాల్గొనే వారము.

8. పీఠంలో ఉన్నన్ని రోజులూ, మా సాధనపై మార్గదర్శకాలు పొందడానికి గురూజీని వ్యక్తిగతంగా మరేదైనా ప్రశ్న అడగడానికి కూడా అవకాశాలు ఉన్నాయి. ఇవి ఏ సాధకుడికైనా నిజంగా అద్భుతమైన అవకాశాలు.

9. సాయంత్రపు పూజ, మరుసటి రోజు పూజ కోసం ఏర్పాట్లు – ఇవి సాయంత్రం పూట ఉండే పనులు.

పీఠంలోని గురూజీ, విశాలమ్మ పీఠం యొక్క మరియు శ్రీ విద్యా సూత్రాల ప్రకారం మన మార్గంలో పరిపూర్ణంగా ఉండాలని శిష్యులు మరియు స్వచ్ఛంద సేవకులను ప్రేమగా మరియు దృఢంగా నిర్దేశిస్తారు. ఈ ప్రక్రియ మనం పీఠంలో ఉన్నన్ని రోజులు కూడా జరుగుతూ ఉంటుంది. పీఠంలో సేవను పూర్తి చేసిన తర్వాత కూడా వాటిని మన జీవితములో అనుసరించే విధముగా

ముందుకు తీసుకువెళతారు. సత్సంగం మరియు ఉదయపు వాహ్యాళి సమయంలో గురూజీ మన జీవితంలోని ప్రతి అంశంలో అమ్మను చూడగల అవగాహన కల్పిస్తారు. ఇది శిష్యులు అందరికి ఒక అభ్యాసం. ఉషా అమ్మ (శ్రీ. అరుణాంబ), చాలా ప్రేమగా, నిరాడంబరంగా ఉంటారు. నేను మా అమ్మతో మాట్లాడుతున్నట్లుగానే ఆమెతో సంభాషించడం చాలా సంతోషంగా ఉంది.

పీఠంలో ఉన్నప్పుడే నాకు గురుమంత్రం దీక్ష ఇచ్చారు. వ్యక్తిగతంగా నన్ను తీర్చిదిద్దే విషయంలో గురూజీ ఎంతో శ్రద్ధ చూపించి, నన్ను కరుణించారు. వారి చిరునవ్వు, హాస్యం ఎంతో మంచి అనుభూతులు ఇచ్చాయి. అలాగే నాకు శ్రీ యంత్రం కూడా గురూజీ చేతుల మీదుగా లభించింది. మకర సంక్రాంతి వేడుకలలో కుటుంబసభ్యుల వలె మేమంతా పాల్గొన్నాము. నేను బస చేసిన సమయంలో, పీఠంలో స్వచ్ఛంద సేవ చేసిన ఇతర శిష్యులను కలుసుకున్నాను పీఠంలో వారి సేవ తర్వాత వారి కుటుంబాల్లో చాలా శుభకార్యాలు జరిగాయి అని తెలుసుకున్నాను.

ప్రతి శిష్యుడు సేవను ఆస్వాదించాలని మరియు పీఠంలో గడపడానికి వారికి కూడా అవకాశం లభించాలని కోరుకుంటున్నాను. మనం విశాల దృక్పథంతో కొత్త అనుభవాలు, కొత్త విషయాలు తెలుసుకోవాలని పీఠమునకు వెళితే అక్కడ ఉన్న శక్తి మనల్ని ఎంతో ప్రభావితం చేసి మన లక్ష్యాన్ని చేరుకునేట్లు చేస్తుందని మరియు మనకు సకల శుభాలను కలిగిస్తుందని నేను భావించాను. నేను పీఠంలో ఉండడాన్ని పూర్తిగా ఆస్వాదించాను మరియు ఇష్టపడ్డాను.

**అమ్మ యొక్క దివ్య దృష్టి, పీఠం యొక్క శక్తి మరియు గురూజీ సమక్షంలో గడపడం, అందమైన సత్సంగాలు, పూజలు - అమ్మవారి గురించి మరింత తెలుసుకోవడం మరియు నా గురించి నేను తెలుసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను.**

పీఠంలో ఉన్నన్ని రోజులు నాకు తెలియకుండానే త్వరగా గడిచిపోయాయి. నిర్ణీత సమయం తరువాత నేను పీఠం నుండి బయలుదేరి, ఇంటికి వచ్చేశాను. పీఠంలో గడిపిన సమయాన్ని నేను ఎంతో విలువైనదిగా భావిస్తున్నాను. మళ్లీ రమ్మని నన్ను ఎప్పుడు పిలుస్తారా అని నేను ఎదురు చూస్తున్నాను.



**రాజేష్ పఅప్పిల్**

**ఆక్లాండ్, న్యూజీలాండ్.**



## బాలల విభాగము

# తెనాలి రామకృష్ణ కధలు

# పాలు తాగని పిల్లి



విజయనగర సామ్రాజ్యంలో నివాసిస్తున్న ప్రజలకు ఒకనాడు ఒక గడ్డు సమస్య వచ్చిపడింది. నగరంలో ఎలుకల బెడద ఎక్కువ అవ్వడం వల్ల ఆ ఎలుకలు ఇండ్లలోని ఆహారపదార్థాలను మరియు ధాన్యం బస్తాలను నాశనం చేయసాగాయి. ఈ సమస్య నుంచి ఎలా అయినా బయటపడాలని ఆలోచించిన రాజాస్థానం వారు, నగరంలోని ప్రజలకు పిల్లులను పెంచమని చెప్పారు. రాయల వారు కూడా తమ ఆస్థానంలోని ఉద్యోగులకు మరియు కవులకు పిల్లులను ఉచితంగా ఇచ్చి పెంచమని చెప్పారు. పిల్లులను పెంచదానికి అవసరమయ్యే పాల కోసం ప్రతి ఒక్క ఉద్యోగికి ఒక్కొక్క ఆవును కూడా ఇచ్చారు. అందరి కవులతో పాటు తెనాలి రామకృష్ణ కూడా ఒక ఆవు మరియు ఒక పిల్లిని పెంచమని అప్పగించారు.

తెనాలి రామకృష్ణ పిల్లికి సరిగా పాలు త్రాగించక, తిండి పెట్టక, ఆవు ఇచ్చిన పాలను తమ కుటుంబ అవసరాలకు వినియోగించసాగాడు. కొన్నాళ్ళకు సరైన ఆహారం లేక పిల్లి బక్కచిక్కి పోయింది . దాని ఆకలి తీర్చుకోవడం కోసం ఆ పిల్లి రాత్రంతా మేల్కొని రామకృష్ణుడి ఇంట్లో ఉన్న ఎలుకలనే కాక అతని ఇంటి చుట్టుపక్కన ఇళ్ళలో ఉన్న ఎలుకలను కూడా తినేస్తూ వచ్చింది. అందు వల్ల రామ కృష్ణుడు ఇంట్లో గాని మరియు రామకృష్ణుడు ఇంటి చుట్టుపక్కల ఇళ్లల్లో కానీ ఒక్క ఎలుక కూడా కనిపించేది కాదు.



కొన్నాళ్ళకి ఆ ప్రాంతంలో ఒక్క ఎలుక కూడా కనిపించకుండా పోవడంతో ఆ పిల్లికి తినుటకు ఆహారం లేక బక్కచిక్కి పోయి నడవలేని పరిస్థితుల్లోకి వచ్చింది.

ఒక రోజు కృష్ణదేవరాయలగారు తమ ప్రభుత్వ ఉద్యోగులకు మరియు కవులకు ఇచ్చిన పిల్లులను ఎవరైతే బాగా పెంచారో వారికి తగిన బహుమతి ఇచ్చి సత్కరింపబడును అని ప్రకటించారు. పిల్లులను పెంచుతున్న వారంతా పౌర్ణమి నాటికి తమ పిల్లులను తీసుకొని రాయలవారి ఆస్థానానికి రావలసిందిగా రాజాస్థానం వారు ఆజ్ఞాపించారు.

ఈ ప్రకటనను విన్న రామకృష్ణుడు ఆలోచనలో పడ్డాడు.

"ఆవు ఇచ్చిన పాలను నేను నా కుటుంబ సభ్యులు హాయిగా తాగేశాము. ఈ పిల్లికి ఒక్క రోజు కూడా పాలు పోయలేదు. ఈ పిల్లి ఇప్పుడు ఆకలికి అలమటిస్తూ బక్కచిక్కి పోయి చనిపోయే పరిస్థితుల్లో ఉంది. ఇప్పుడు దీన్ని తీసుకెళ్ళి రాయలవారికి చూపిస్తే సరిగ్గా పెంచలేదని రాయలవారు నన్ను శిక్షించవచ్చు, జరిమానా కూడా విధించవచ్చు. పౌర్ణమికి ఇంకా వారం ఉన్నది , ఈ లోగా ఈ గండం నుంచి ఎలాగైనా బయట పడాలి" అని రామకృష్ణుడు ఆలోచించసాగాడు.

చాలా సేపు ఆలోచించగా రామకృష్ణునికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే తన భార్యకు ఒక గిన్నెలో వేడి వేడి పాలు తీసుకురమ్మని చెప్పాడు. చెప్పిన విధంగానే ఆమె ఒక గిన్నెలో వేడి వేడి పాలు తీసుకొని వచ్చింది .రామకృష్ణుడు ఆ పాల గిన్నె ఒక చోట పెట్టి పిల్లిని తీసుకువచ్చి ఆ పాలు తాగించాలి అని ప్రయత్నించాడు.

పాలను చూసిన వెంటనే పిల్లి ఎంతో ఆనందంతో



తాగడానికి ముందుకు వచ్చింది. పాలు వేడి వేడిగా ఉండడం వలన పిల్లి మూతి కాలిపోయి అక్కడనుంచి అరుస్తూ పారిపోయింది. తెనాలి రామకృష్ణ దానిని మళ్లీ తీసుకువచ్చి పాల దగ్గర విడిచిపెట్టాడు. ఎంత ప్రయత్నించినా ఆ పిల్లి పాలు తాగటానికి ఇష్టపడలేదు . అది పాలను చూసి ముఖం తిప్పుకుని రామకృష్ణుని నుండి తప్పించుకునుటకు ప్రయత్నించింది .

ఇదంతా చూసిన రామకృష్ణుడు తన పన్నాగం పనిచేసిందని ఎంతో సంతోషించి, "హమ్మయ్య! గండం తప్పింది" అనుకొని గట్టిగా గాలి పీల్చుకున్నాడు.

రాయలవారు చెప్పిన పౌర్ణమి రోజు రానే వచ్చింది. అందరూ తమ పిల్లులను తీసుకుని సభలో హాజరు అయ్యారు. ఒక పిల్లి కంటే ఇంకొక పిల్లి బాగా బలిసి అడుగు తీసి అడుగు పెట్ట లేని పరిస్థితుల్లో ఉన్నాయి. ఎలుక కనబడినా సరే పరుగెత్తి పట్టుకోలేనంత లావుగా ఉన్నాయి. ఆ సమయంలో రామకృష్ణుడి దగ్గర ఉన్న పిల్లి కుంగి కృశించి , బక్కచిక్కి పోయి రేపోమాపో చనిపోయేలా ఉండటాన్ని గమనించారు రాయలవారు.

ఆ పిల్లి ని చూడగానే శ్రీ కృష్ణదేవరాయల కి కోపం వచ్చింది మరియు ఆశ్చర్యం కూడా కలిగింది .

"రామకృష్ణ కవీ! మీ పిల్లి ఇంత బలహీన పడిపోవడానికి కారణం ఏమిటి? ఇది ఇంతగా బక్కచిక్కి పోయి రేపోమాపో చచ్చేలా ఉంది .మేము ఇచ్చిన ఆవుపాలను నీవు దీనికి తాగించలేదా?" అని రాయలవారు అడిగారు.

రామకృష్ణుడు వినయంగా, "మహాప్రభూ! ఈ పిల్లిని పెంచడంలో నేను పడిన తిప్పలు అన్నీ ఇన్నీ కావు , ఈ పిల్లి అసలు పాలను ముట్టదు. కొంచెం పప్పు అన్నం తింటుంది. ఎప్పుడూ దీని దృష్టి ఎలుకలు మీదే ఉంటుంది. దీని పుణ్యమా అని మా ఇంట్లో మా చుట్టుపక్కల ఒక్క ఎలుక కూడా లేదు కావున మేము అందరం హాయిగా నివసిస్తున్నాము"అని చెప్పాడు.

రామకృష్ణుడి మాటలు విని ఆ సభలో ఉన్న మంత్రులు కూడా ఎంతో ఆశ్చర్యపోయారు. రాయలవారు ఆయన మాటలు నమ్మకుండా ఒక భటుడుని పిలిచి ఒక గిన్నెలో పాలు తెప్పించి ఒక చోట పెట్టి,

"రామకృష్ణుడి పిల్లి తో పాలను తాగించండి" అని ఆజ్ఞాపించారు. రామకృష్ణుడు పట్టుకున్న పిల్లిని తీసుకుని వెళ్లి పాల ముందు నిలబెట్టారు. అది పాలు చూడగానే వెనుకకు పరిగెత్తసాగింది . అది చూచి అందరూ ఆశ్చర్య పడసాగారు. రామకృష్ణ కవి చెప్పిన మాటలు నిజమేనని అంతా నమ్మారు.

కానీ రాయల వారికి మాత్రం ఈ విషయం కొంచెం వింతగానే తోచింది. లోకంలో ఎక్కడైనా పాలు త్రాగని పిల్లి ఉంటుందా..? రామకృష్ణుడు ఏదో కొంటె పని చేసి ఉంటాడు . అందువల్లనే ఈ పిల్లి పాలు తాగడానికి భయపడుతున్నది. అనుకొని ఆ పిల్లిని తన దగ్గరకు తెప్పించుకుని దాని నోరు పరీక్షించగా దాని మూతి కాలిన మచ్చలు కనబడ్డాయి. అంతేకాక పిల్లి నాలుక చివర వాతలు పడినట్లు కనిపిస్తుంది.

వాటిని చూసిన రాయలవారు కోపించి ,"రామకృష్ణ కవీ! మీరు పిల్లి పాలు తాగకుండా ఏదో చమత్కారం చేసినట్లు గ్రహించాము. మీరు నిజం చెప్తే క్షమించి విడిచి పెడతాము,



లేకుంటే కఠిన శిక్ష విధిస్తాము" అని గట్టిగా చెప్పారు.

రామకృష్ణుడు జరిగిన విషయం అంతా చెప్తాడు. "మహాప్రభూ! మీరు మా ఎలుకల బాధ తీర్చడం కోసం పిల్లిని మాకు ఇప్పించారు. ఈ పిల్లి వలన మా ఇంటిలోని ఎలుకల బాదే కాక మా ఇరుగు పొరుగుల ఇళ్ళ యందు ఎలుకల బాధ కూడా పోయినది. మీకు అనుమానం గా ఉన్నచో మీరు ఎవరినైనా పంపి మా ఇంటిలో కానీ ఇంటి పరిసరాలలో కానీ ఎక్కడైనా ఒక్క ఎలుక కనపడుతుందేమో తెలుసుకొని రమ్మనండి. నేను నా పిల్లిని ఎలుకల బాధ తొలగించే స్థితిలో ఉంచాలనే ఆ విధంగా తయారు చేశాను. మీరు పిల్లినిచ్చి మా ఎలుకల బాధ పోగొట్టడమే కాక మాకు నిత్యమూ కావాల్సిన పాలు, పెరుగు ,నెయ్యి మొదలగు వాటికి లోటు కలగకుండా ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు .నా పిల్లి వలె ఇచ్చట ఉన్న ఏ పిల్లి అయినా ఎలుకలను పట్టి చంపగలదేమో పరీక్ష పెట్టి చూడండి. కడుపు నిండా తిని బలిసిన పిల్లులు ఎలుకలను పట్టడానికి ప్రయత్నిస్తాయా? ఇక్కడికి వచ్చిన వారిని అడిగి తెలుసుకుని నన్ను శిక్షించడమో, రక్షించడమో చేయండి మహాప్రభూ" అని చెప్పాడు .

రామకృష్ణుని మాటలు విని రాయలవారు అధికంగా బలిసిన పిల్లులు తెచ్చిన వారిని విచారించగా వారి ఇళ్లలో ఇంకా ఎలుకల బాధ పూర్తిగా పోలేదు అని తెలిసింది. రామకృష్ణుని ఇంటి యందు మరియు ఇంటి పరిసరాలులో విచారించగా. తమకు ఎలుకల బెడద ఏమాత్రం లేదని వాళ్ళు తెలియజేశారు. ఈ సమాధానం విన్న రాయలవారు రామకృష్ణుడు చేసిన పని మంచిదే అని తలచి రామకృష్ణుని తెలివికి మరియు సమయస్ఫూర్తికి మెచ్చుకుని అతనికి పదివేల వరహాలు బహుమతిగా ఇచ్చి పంపారు. అందుకే, ఉపాయంతో ఏ కార్యాన్నైనా సాధించవచ్చును.



# రాబోయే కార్యక్రమాలు

**6**
**జూన్**
**2024**

## నెలలో వచ్చే పండుగలు



జూన్ 14వ తారీఖు
ధూమావతి జయంతి

| | | |
|---|---|---|
| 1వ తారీఖు | - | హనుమజ్జయంతి |
| 2వ తారీఖు | - | భద్రకాళి జయంతి (అపర ఏకాదశి) |
| 14వ తారీఖు | - | ధూమావతి జయంతి |
| 17వ తారీఖు | - | నిర్జల ఏకాదశి |
| 21వ తారీఖు | - | ఏరువాక పౌర్ణమి |
| 26వ తారీఖు | - | సంకట హర చతుర్థి |

# జూన్ నెలలో గురూజీ పర్యటన వివరాలు

1వ తేదీ హైదరాబాదు

2 నుండి 5 వరకు కాంచీపురము

6 నుండి 7 వరకు కోయంబత్తూర్

8 నుండి 30 వరకు కాంచీపురము

# జూన్ నెలలో శ్రీవిద్య క్లాస్ మాడ్యూల్స్ వివరాలు

**-: శ్రీవిద్యా శిక్షణా తరగతులు :-**

**గమనికః జూన్ నెలలో జరిగే శ్రీ విద్యా తరగతులన్నీ ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ రెండు పద్ధతులలో జరుగుతాయి.**

**ఆఫ్ లైన్ తరగతులకు హాజరు కావాలనుకున్నవారు కంచి పీఠమునకు రావలెను.**

**మరిన్ని వివరాలకు 80882 56632 నంబరు సంప్రదించవలెను,**

**జూన్ 15**

భారత కాలమానం ప్రకారం

సాయంత్రం 6:00 నుండి రాత్రి 9:00 వరకు

**ప్రాణ ప్రతిష్ఠ ఎలా చేయాలి** అనే అంశం మీద శిక్షణా తరగతి

(ఈ క్లాసులు తెలుగు మరియు ఇంగ్లీష్ లలో ఒకే తేదీ, ఒకే సమయంలో జరుగును)

**జూన్ 19, 20**

అడ్వాన్స్ శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 3 & 4),

భారత కాలమానం ప్రకారం సాయంత్రం

6:00 నుండి రాత్రి 9:00 వరకు

ఇంగ్లీష్ (ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్)

**జూన్ 20, 21**

అడ్వాన్స్ శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 3 & 4),

భారత కాలమానం ప్రకారం సాయంత్రం

6:00 నుండి రాత్రి 9:00 వరకు (ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్)

**జూన్ 21, 22 (ఇంగ్లీష్ లో)**

అడ్వాన్స్ శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 5 & 6),

భారత కాలమానం ప్రకారం సాయంత్రం

6:00 నుండి రాత్రి 9:00 వరకు(ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్)

**జూన్ 22, 23 (తెలుగులో)**

అడ్వాన్స్ శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 5 & 6),

భారత కాలమానం ప్రకారం సాయంత్రం

5:00 నుండి రాత్రి 9:00 వరకు(ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్)

**జూన్ 29, 30**

ప్రాథమిక శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 1 & 2),

భారత కాలమానం ప్రకారం సాయంత్రం

6:00 నుండి రాత్రి 9:00 వరకు(ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్)

(ఈ క్లాసులు తెలుగు మరియు ఇంగ్లీష్ లలో ఒకే తేదీ, ఒకే సమయంలో జరుగును)

**ప్రాథమిక శ్రీ విద్య తరగతులలో నమోదు చేసుకోవడానికి క్రింద లింక్‌ని ఉపయోగించండి**

https://srimeru.org/registration-form











Pradhana dwara puja



Guruji and Amma receiving the keys from owner of the house in Kancheepuram



Go puja by Guruji















House-warming ceremony at our new premises - Kancheepuram











Our beloved Gururmatha, Usha Amaa's Birthday Celebrations at Kancheepuram

# ఆణిముత్యాలు

"ఆచార్యా ద్దైవ విద్యా విదితా సాధిష్టం ప్రాపత్"

**- శ్రీ గురు కరుణామయ**

GURUVANI

**SRIVIDYA LEARNING CENTRE**
#27&28 Chairman Rajamanikyam Street, Karthinagar,
Near new railway station, KANCHIPURAM 2, Tamil Nadu - 631502, India.
Ph. +91 8088 25 66 32 | srimeru999@gmail.com | www.srimeru.org